మోడల్ పేపర్

సర్వ శిక్షా అభియాన్ – ఆంధ్రప్రదేశ్

8వ తరగతి – సంగ్రహణాత్మక మదింపు – I (2014-2015)

సాంఘిక శాస్త్రము

విద్యార్థి పేరు : .....సమయం : 2.30 గం.

రోలు నెం. : ..... మార్కులు : 100

విద్యా ప్రమాణాలు	విషయావగాహన	పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం	సమాచార నైపుణ్యాలు	సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం	పట నైపుణ్యాలు	ప్రశంస, సున్ని తత్వం	మొత్తం
ప్రశ్నల క్రమ సంఖ్య	1 – 23	24	25, 26	27	28,29	30	30
కేటాయించిన మార్కులు	40	10	15	10	15	30	100 మార్కులు
పొందిన మార్కులు							
గ్రేడు							

I. విషయావగాహన (40 మార్కులు)

ఎ) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×10=20 మార్కులు

1. ప్రాచీన గ్రీకుల కాలం నాటి పటాల గురించి వివరించండి.

2. ఎస్కిమోల ఆహారపు అలవాట్లను వివరించండి. వారు తమ ఆహారాన్ని ఏ విధంగా సాధిస్తారో వివరించండి.

3. ఉప్పు సత్యాగ్రహం తన ఉద్దేశాలను సాధించడంలో ఏ మేరకు విజయవంతమయింది? మీ అంచనాను వివరించండి.

4. కరువు పరిస్థితులలో భ్రుత్వం రైతులకు ఏ విధంగా సాయపడగలదు?

www.khaleelidea.webnode.com

బి) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. **2×5=10 మార్కులు**

5. సముద్ర ప్రభావిత, ఖండాంతర్గత శీతోష్ణస్థితుల తేడాలను తెలపండి.

6. ధర్మల్ మరియు సోలార్ విద్యుత్‌లలో ఏది వాడడం మంచిది? ఎందుకు?

7. ధృవ ప్రాంతాలలో ఏ విధమైన చెట్లు కనిపించవు. కారణమేమిటి?

8. మన దేశంలో అడవుల తగ్గుదలకు కారణాలను వివరించండి.

www.khaleelidea.webnode.com

సి) **కింది ప్రశ్నలన్నింటికీ జవాబులివ్వండి.** **5×1=5 మార్కులు**

9. మొదటిసారిగా శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి ఎవరెస్టు శిఖరం ఎత్తును కొలిచిందెవరు?

10. 5^0C మరియు – 5^0C, ఈ రెండింటిలో ఏ ఉష్ణోగ్రత దగ్గర మనకు ఎక్కువ చలిగా అనిపిస్తుంది?

11. 'అర్ధరాత్రి సూర్యుడి దేశం' అని దేనిని పిలుస్తారు?

12. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలకు ఏ పోరాటంతో సంబంధమున్నది?

13. గోదావరి నదిపై నిర్మించబడిన ఏ ఆనకట్ట డెల్టా ప్రాంతాలు సంపన్నమవడానికి దోహదం చేసింది?

డి) **సరైన జవాబును గుర్తించండి.** **10×½=5 మార్కులు**

14. ఐసోలైన్స్ ( )

ఎ) కాంటూరు రేఖలు బి) భూస్వరూపాలు సి) పీఠభూములు డి) సరిహద్దు రేఖలు

15. అల్ఇద్రిసీ తయారుచేసిన పుటాల్లో కేంద్ర స్థానంలో ఇది ( )

ఎ) గ్రీసు బి) ఐరోపా సి) ఆఫ్రికా డి) అరేబియా

16. ప్రతి 1000 మీటర్ల ఎత్తుకు ఉష్ణోగ్రతలో తగ్గుదల ( )

ఎ) 6 బి) 5 సి) 4 డి) 3

17. సూర్యుడి నుండి నిరంతరాయంగా వెలువడే శక్తిని ఇలా పిలుస్తారు ( )

ఎ) సౌరపుటం బి) సౌర వికిరణం సి) పరావర్తనం డి) భూగోళం వేడెక్కడం

18. సంవత్సరమంతా ఘనీభవించి ఉండే మహాసముద్రం ( )

ఎ) ఆర్కిటిక్ బి) హిందూ సి) అట్లాంటిక్ డి) పసిఫిక్

19. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే నిర్ణీత మార్గాన్ని ..... అంటారు ( )

ఎ) అక్షము బి) వలయము సి) భూమధ్యరేఖ డి) కక్ష్య

20. 'ఇగ్లూ' అనగా ( )

ఎ) మంచు బి) ఎస్కిమో సి) చల్లని డి) ఆవాసము

21. కాయక్ లు అనేవి చిన్న ( )

ఎ) ఆయుధాలు బి) జంతువులు సి) ఇళ్ళు డి) పడవలు

www.khaleelidea.webnode.com

22. రాయలసీమ ప్రయోజనాల కొరకు నిర్మించబడిన కాలువ ( )

ఎ) తెలుగు గంగ బి) బకింగ్ హాం సి) కర్నూలు – కడప డి) ఏదీకాదు

23. 'సీడెడ్ జిల్లా' కానిది ( )

ఎ) చిత్తూరు బి) కృష్ణా సి) కర్నూలు డి) కడప

II. విషయాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. 10 మార్కులు

24. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1 × 10 = 10 మార్కులు

ధృవప్రాంతంలో అనేక నెలల పాటు వరుసగా పగళ్ళు, రాత్రులు ఉంటాయి. మన ప్రాంతంలో మాదిరి రోజూ సూర్యోదయం, సూర్యాస్తమయాలు ఉండవు. ఇక్కడ ఎంత చలిగా ఉంటుందంటే ఎక్కడ చూసినా మంచు, మంచు గడ్డలే.

ఒకవేళ మీరు ధృవప్రాంతంలో గనుక నివసించేవారయితే మీ జీవన విధానం లో ఎటువంటి మార్పులు ఉండేవి? ఊహించి మీ సొంత మాటల్లో వ్యాఖ్యానించండి.

(లేదా)

మన జాతీయోద్యమంలో అనేక మంది గొప్ప నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారు. అయితే ఈ త్యాగఫలాలు నేటికీ దేశప్రజలందరికీ అందలేదు.

ఈ అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా? సొంతమాటల్లో వ్యాఖ్యానించండి.

III. సమాచార నైపుణ్యాలు (15 మార్కులు)

25. కింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి. 5×2=10 మార్కులు

ఎస్కిమోలు

భాషలు	– ప్రధానంగా మూడు భాషలున్నాయి – అవి అల్యుయిట్, యుపిక్, ఇన్యుపిక్
సామూహిక జీవనం	– చిన్నచిన్న బృందాలలో నివసిస్తారు – బృందాలలో పనిచేయడం వీరికి చాలా అవసరం
ఆవాసము	– జంతుచర్మాలతో చేయబడిన గూడరాలు – మంచుఇళ్ళు
బట్టలు	– జంతుచర్మాలతో చేసిన బూట్లు, పాంట్లు ధరిస్తారు.
వినోదం	– కుస్తీ, పరుగు పందేలు, హార్పూన్ విసిరే పోటీలు, అథ్లెటిక్ పోటీలు మొదలైనవి

1) ఎస్కిమోలు మాట్లాడే ప్రధాన భాషలేవి?

2) ఎస్కిమోల జీవనంలో జంతు చర్మాలకు గల ప్రాముఖ్యత తెలపండి.

3) బూట్లు ధరించడం ఎస్కిమోలకు తప్పనిసరి ఎందుకని?

4) ఎస్కిమోల వినోద అంశాలలో వేటిని నేటికీ మనదేశంలో చూడవచ్చు?

5) ఎస్కిమోలు సామూహికజీవనానికి ఎందుకు ప్రాముఖ్యత నిస్తారని మీరు అనుకుంటున్నారు?

26. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి. 5×1=5 మార్కులు

సతత హరిత అడవులు	అధిక వర్షపాతం, ఉష్ణోగ్రత ఉండే ప్రాంతాల్లో ఉంటాయి. – కదంబం, వెదురు, నేరేడు వంటి చెట్లు ఉంటాయి.
ఆకురాల్చు అడవులు	సంవత్సరంలో కొన్ని నెలలు మాత్రమే వర్షాలు పడి అధికభాగం పొడిగా, వేడిగా ఉండే ప్రాంతాల్లో ఉంటాయి. – వేగి, పగిస, బండారు, జట్టెగి వంటి చెట్లుంటాయి.
ముళ్ళ అడవులు	చాలా తక్కువ వర్షం, అధిక ఉష్ణోగ్రత ఉండే ప్రాంతాల్లో ఉంటాయి. – కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలో ఉంటాయి.
సముద్ర తీర చిత్తడి అడవులు	ఇవే మడ అడవులు – ఉప్పుపొన్న, బొడ్డుపొన్న, ఉరడు మడ మొదలైన చెట్లు ఉంటాయి.

www.khaleelidea.webnode.com

1. ఆంధ్రప్రదేశ్ లో ఏ రకం అడవులు ఎక్కువగా ఉంటాయి?

2. ఆకురాల్చు అడవులు ఏ ప్రాంతాలలో ఉంటాయి?

3. మడ అడవుల్లో కనిపించే కొన్ని చెట్ల పేర్లు రాయండి

4. కడపజిల్లాలో ఏ రకం అడవులు ఎక్కువగా ఉన్నాయి?

5. భూమధ్య రేఖా ప్రాంతంలో సతత హరితారణ్యాలు ఉన్నాయి. కారణం తెలపండి.

IV. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం (10 మార్కులు)

ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి. 1×10=10 మార్కులు

27. స్వాతంత్ర్యానికి ముందరి కౌలు రైతుల పరిస్థితిని, నేటి రైతుల పరిస్థితితో పోల్చి వివరించండి.

(లేదా)

భూమి ఆకృతి గురించి భూభ్రమణం గురించి వివరించినపుడు ఒక నిరక్షరాస్యుడైన వ్యక్తి నుంచి ఎదురవగల ఏవైనా 5 ప్రశ్నలను రాయండి.

V. పటనైపుణ్యాలు (15 మార్కులు)

28. కింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి. 5×2=10 మార్కులు

www.khaleelidea.webnode.com

1) ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని జిల్లాలు ఉన్నాయి?

2) మీ జిల్లాతో సరిహద్దులను పంచుకుంటున్న జిల్లాల పేర్లు తెలపండి.

3) ఆంధ్రప్రదేశ్ యొక్క తూర్పు సరిహద్దును తెలపండి.

4) ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రస్తుత ఆకృతి మీకు ఇష్టంగా ఉందా? లేదా? ఎందుకు?

5) చిత్తూరు జిల్లాకు ఏ దిక్కున తమిళనాడు రాష్ట్రం కలదు?

29. ప్రపంచపటంలో కింది వానిని గుర్తించండి. 5×1=5 మార్కులు

1) బ్రిటన్ 2) ఫ్రాన్సు 3) జర్మనీ 4) రష్యా 5) భారతదేశం

VI. ప్రశంస, సున్నితత్వము (10 మార్కులు)

ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి. (1×10 = 10 మార్కులు)

30. ఒక శక్తి వనరుగా సూర్యుడి విశిష్ఠతను వివరించండి.

(లేదా)

భారత జాతీయోద్యమంలో గాంధీజీ పాత్రను వివరించండి.

www.khaleelidea.webnode.com